# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 34 పేజీలు - 6 శనివారం 28 డిసెంబర్ 2024


## నిమ్స్‌లో ఓపీ సేవలు బంద్

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్27:** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి దేశమంతా నివాళులర్పిస్తోంది. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి కూడా మన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పించింది. అయితే మాజీ ప్రధాని మృతికి నివాళిగా శుక్రవారం ఓపీ(ఔట్ పేషెంట్) సేవలను నిలిపివేస్తున్నట్లు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ బీరప్ప ప్రకటించారు. కేవలం ఎమర్జెన్సీ, క్యాజువలిటీ సర్వీసులు మాత్రమే పని చేస్తాయని పేర్కొన్నారు. ఓపీ సాధారణ సేవలు డిసెంబర్ 28 నుంచి అందుబాటులోకి వస్తాయని డాక్టర్ బీరప్ప స్పష్టం చేశారు. ఓపీ సేవలను ఆకస్మికంగా నిలిపివేయడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన తాము ఎక్కడ చూయించుకోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఓపీ సేవలు బంద్ చేస్తున్నట్లు ఎలాంటి ప్రకటన చేయకపోవడం, ఇక్కడికి వచ్చాక సేవలు నిలిపివేసినట్లు తెలియడంతో రోగులు, వారి అటెండర్లు నిమ్స్ డాక్టర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మన్మోహన్‌కు రేవంత్ నివాళి

- పార్థివదేహం వద్ద మంత్రులతో కలిసి శ్రద్ధాంజలి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 27:** మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సీఎంతోపాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ ఎంపీలు ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ మార్గ్ వద్ద ఉన్న మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్నారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశ ప్రజలకు తీర్చలేనటువంటి లోటన్నారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధాని మంత్రిగా ఉన్నప్పుడు మొట్ట మొదటిసారిగా మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక శాఖ మంత్రి నియమించారని గుర్తు చేశారు. 15 టన్నుల బంగారాన్ని కుదవపెట్టి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చారన్నారు. భారతదేశ ఆర్థిక పరిస్థితి కుదేలైన సమయంలో ప్రధానిగా పీవీ నరసింహారావు, ఆర్థిక శాఖ మంత్రిగా మన్మోహన్ సింగ్ వచ్చారని వెల్లడించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి గల ముఖ్య కారకుడు మన్మోహన్

వివరాలు 2లో





# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

- ఇంటికి వెళ్లి నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము
- ప్రధాని మోడీ, అమిత్ షా తదితరుల శ్రద్ధాంజలి
- కేబినేట్ భేటీలో ఘనంగా నివాళి
- వారంపాటు దేశంలో సంతాపదినాలు
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
- ప్రధాన కార్యాలయాలపై జాతీయజెండా అవనతం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 27:** భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల

వివరాలు 2లో

# మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

- తెలంగాణతో ఆయనది ప్రత్యేక అనుబంధం
- రాష్ట్ర ఏర్పాటుకు సహకరించారని కెసిఆర్ ప్రకటన
- మన్మోహన్ అంత్యక్రియల్లో బిఆర్ఎస్ నేతలు
- ఘనంగా నివాళి అర్పించనున్న కెటిఆర్ బృందం
- కెసిఆర్ ఆదేశాలతో హస్తినకు పయనం



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్27:** మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు భారత రాష్ట్ర సమితి నేతలు హాజరు కానున్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, పార్టీ ఎంపీలు, ప్రతినిధులు నివాళులర్పించనున్నారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరు కావాలని కేటీఆర్, ఎంపీలను ఆ పార్టీ అధినేత ఆదేశించారు. ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారన్నారు. ఆయనతో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు మన్మోహన్ అందించిన సహకారం తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదు. తెలంగాణ కోసం పోరాడిన సమయంలో ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ అండగా నిలిచారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం మరువలేనిది.

వివరాలు 2లో




## ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు

- 31 వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు
- హైకోర్టులో విచారణ..31కి వాయిదా

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి ఘన నివాళు లర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్...




# నిజమైన రాజనీతిజ్ఞుడు మన్మోహన్

- దేశం కోసమే తన జీవితాన్ని దారపోశారు
- మన్మోహన్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తాం
- సీడబ్ల్యూసీ ప్రత్యేక సమావేశంలో తీర్మానం

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 27:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సంతాప తీర్మానం చేసింది. మన్మోహన్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తామని సీడబ్ల్యూసీ తీర్మానం చేసింది. ఆయన నిజమైన రాజనీతిజ్ఞుడని, దేశం కోసమే తన జీవితాన్ని దారపోశారని గుర్తు చేసుకు న్నారు. ఏఐసీసీ కార్యాలయంలో సీడబ్ల్యూసీ సభ్యులు సమావేశమై సంతాప తీర్మానం చేశారు. శనివారం జరిగే మన్మోహన్‌సింగ్ అంతిమ సంస్కారాల నిర్వహణపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, సోనియా, రాహుల్ గాంధీ, ప్రియాంక, తదితర నేతలంతా పాల్గొన్నారు. భారతదేశ రాజకీయ, ఆర్థిక రంగంలో మన్మోహన్ ఒక మహోన్నత వ్యక్తి అని, ఆయన చేసిన కృషి దేశాన్ని మార్చివేసిందని తెలిపింది. అందుకే ప్రపంచ వ్యాప్తంగా ఆయనకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందని గుర్తుచేసుకున్నారు. 1990 ప్రారంభంలో ఆర్థిక మంత్రిగా భారతదేశ ఆర్థిక సరళీ కరణకు రూపశిల్పి అని కొనియాడారు. అసమానమైన దూర దృష్టితో వరుస సంస్కరణలను ప్రారంభించారన్నారు. దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి రక్షించడమే కాకుండా ప్రపంచ మార్కెట్లకు



కూడా తలుపులు తెరిచాయని స్మరణచేసుకున్నారు. నియంత్రణ సడలింపు, ప్రైవేటీకరణ మరియు విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహం వంటి విధానాల ద్వారా భారతదేశం వేగవంతమైన ఆర్థిక వృద్ధికి పునాది వేశారని నేతలు నెమరువేసుకున్నారు. ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉద్భవించిందని కొనియాడారు. ఇది ఆయన ప్రతిభ, దార్శనికతకు నిదర్శనం అని సీడబ్ల్యూసీ పేర్కొంది.నిజమైనరాజనీతిజ్ఞుడుమన్మోహన్ సింగ్ అని పేర్కొంది.

## న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం

- సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి
-హెచ్చరించిన ఆర్టీసీ ఎండి సజ్జనార్







## మన్మోహన్ మృతికి కాంగ్రెస్ సంతాపం

## మన్మోహన్‌కు రేవంత్ నివాళి

(మొదటి పేజీ తరువాయి)

సింగ్ అని మల్లు రవి కొనియాడారు. ఆ ఐదు సంవత్సరాలు ఆర్థిక ఇబ్బందులను బయటపడి ప్రగతి పథంలో ముందుకు వెళ్ళిందన్నారు. మన్మోహన్ సింగ్ అంటేనే సంస్కరణలకు పెట్టింది పేరని.. దేశం ఒక మహా నేతను కోల్పోయిందన్నారు. మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణల అడుగుజాడల్లోనే తదుపరి వచ్చిన ప్రధాన మంత్రులు నడుచుకున్నారని స్పష్టం చేశారు. ఆయనను గొప్ప ప్రధానిగా గుర్తించి సేవలను అందరూ తలచుకుంటున్నారన్నారు.

## అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ

- సోమవారానికి వాయిదా వేసిన కోర్టు
- వర్చువల్‌గా పాల్గొన్న బన్నీ

తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్27: నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయడానికి పోలీసులు సమయం కోరారు. సంధ్య థియేటర్ ఘటనలో నాంపల్లి కోర్టులో జరిగిన విచారణకు వర్చువల్‌గా అల్లు అర్జున్ హాజరయ్యారు. విచారణను జనవరి 10కి నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. గతంలో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. రిమాండ్ గడువు ముగియడంతో కోర్టు ముందుకు అల్లు అర్జున్ హాజరయ్యారు. డిసెంబర్ 4న ఆర్ టిసి క్రాస్ రోడ్డులో సంధ్య థియేటర్ లో పుష్ప 2 సినిమా విడుదల కావడంతో పాటు హీరో అల్లు అర్జున్ అక్కడికి రావడంతో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. మొత్తంగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడింది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్ మీద బయట ఉన్న అల్లు అర్జున్ రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ గడువు సైతం పూర్తి కావడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయాన్ని నాంపల్లి కోర్టుకు తెలిపారు. రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం అల్లు అర్జున్ తరపున ఆయన లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు. నాంపల్లి కోర్టు ఈ పిటిషన్ విచారణ స్వీకరించింది. కోర్టులో విచారణ ప్రారంభం కాగా, కౌంటర్ ధాఖలు చేసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమయం కోరారు. దాంతో నాంపల్లి కోర్టు తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అల్లు అర్జున్ నేరుగా కాకుండా వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. మొదట అల్లు అర్జున్ విచారణకు వస్తారని నాంపల్లి కోర్టు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరపున లాయర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లగా, అల్లు అర్జున్ అభ్యర్థనను కోర్టు మన్నించింది. నాంపల్లి కోర్టు విధించిన జ్యుడీషియల్ రిమాండ్ గడువు నేటితో ముగియనుందని విచారణ జరిపారు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా 4వ తేదీన సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. థియేటర్ వద్ద తొక్కిసలాట కేసు విచారణనూ సైతం నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. జనవరి 10వ తేదీన తదుపరి విచారణను చేపట్టనున్నట్లు కోర్టు వెల్లడించింది. అల్లు అర్జున్ రిమాండ్ పై సైతం అదేరోజు విచారణ జరగనుంది.

## నోరు తెరిస్తే సీఎం రేవంత్‌వి పచ్చి అబద్ధాలు

**- బీసీల జనాభా ఎంతో తెలియకుండా రిజర్వేషన్ ఎలా ప్రకటిస్తారు : ఎమ్మెల్సీ కవిత**



తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్27: సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతాడని, అందులో భాగంగానే ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చాడని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి వీల్లేదని కవిత అన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నదని చెప్పారు. బీసీ సంఘాలతో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బీసీల జనాభా ఎంతో తెలికుండా హామీ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. జనాభాలో సగానికిపైగా బీసీలు ఉన్నారని చెప్పారు. కానీ 42 శాతం అని కాంగ్రెస్ ఎలా చెబుతుందో అంతుపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ఎన్నికలు నిర్వహిస్తారా.. అనే అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిన తర్వాత, బీసీ జనాభాను వెల్లడించిన తర్వాతే ఎన్నికలపై ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రభుత్వం ఆలోచన చేయకూడదని చెప్పారు. సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా జనవరి 3న ఇందిరా పార్కు వద్ద భారీ సభను నిర్వహిస్తామన్నారు. జనాభా లెక్కల్లో కులగణన చేపట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు ఏటా రూ.20 వేల కోట్లు బడ్జెట్ కేటాయిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిందని విమర్శించారు.

## మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

(మొదటి పేజీ తరువాయి)

సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరపున, దేశ ప్రజల తరపున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

## మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్‌కు భారాస తరపున ఘన నివాళులు' అని కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు ఢిల్లీకి బయల్దేరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ ఎంపీలు, పలువురు నాయకులు శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలోని పార్టీ ఎంపీలు, నాయకుల బృందం ఘన నివాళులర్పించనుంది. అంత్యక్రియల్లో పాల్గొని మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ నేతలు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్ట్‌గా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారని కేసీఆర్ పేర్కొన్నారు. దాంతో పాటు తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం మన్మోహన్ సింగ్‌తో ఉంది. వారి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధముంది. వారెంతో స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న నాకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో నాకు వారందించిన సహకారం మరువలేను. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. వారి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను, ఎంపీలను ఆదేశించాను. ఈ మేరకు వారు హాజరుకానున్నారు అని కేసీఆర్ తెలిపారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి ఘన నివాళు లర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్...



తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 27: భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భారతదేశం ఆర్థికవేత్త, నిరాడంబరి ఒక గొప్ప మహోన్నత వ్యక్తిని కొల్పోయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటన్నారు. దేశ రూపురేఖలే మార్చేసిన ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని ఆయన సేవలను కొనియాడారు. దశాబ్ద పాలనలో విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని తిరుగులేని శక్తిగా మార్చారని పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టం, ఆహార భద్రత, సమాచార హక్కు చట్టం ఇలా ఎన్నో సంస్కరణలు చేసి దేశ రూపురేఖలు మార్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. ప్రధానిగా ఉన్న సమయంలోనే 15వ లోకసభలో తాను పార్లమెంట్ సభ్యుడిని అని ఎన్నో సమావేశాల్లో ప్రధాని తో కలిసి పాల్గొన్నానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్లమెంట్ లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టే సమయంలో నేతలందరినీ ఒక్కతాటి పైకి తీసుకురావడానికి సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ పట్ల తనకంటూ ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర వహించిన మన్మోహన్ సింగ్ ఇకలేరు అనే వార్త తీవ్రంగా కలిసి వేస్తుందని, తెలంగాణ ప్రజల గుండెల్లో మన్మోహన్ సింగ్ చిరస్థాయిగా నిలుస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## మన్మోహన్ మృతికి కాంగ్రెస్ సంతాపం

- వారంపాటు రాజకీయ కార్యకలాపలకు దూరం
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వెల్లడి

తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్27: మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతితో వారం రోజుల పాటు సంతాప దినాలుగా కాంగ్రెస్ ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వం కార్యాలయాలకు, విద్యాసంస్థలకు శుక్రవారం సెలవును ప్రకటించారు. నేటి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి 3వ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతికి ఆయన సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సద్గుణం, నిష్కళంకమైన చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి అని అన్నారు. నవ భారతదేశానికి నిజమైన వాస్తుశిల్పిలలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒకరని అన్నారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం వార్త తనను తీవ్ర దిగ్భాం÷-రతికి గురిచేసినట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గ్టటెక్కించిన మహా ఆర్థిక మేధావిగా ఆయన్ను కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరిచిపోదన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలన్నారు.



## ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు

- 31 వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు
- హైకోర్టులో విచారణ..31కి వాయిదా



తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్27: ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కేటీఆర్‌ను ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది. కాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు డిసెంబర్ 30 వరకు కేటీఆర్‌కు నాట్ టు అరెస్ట్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, అరెస్ట్ చేయవద్దని గత విచారణలో హైకోర్టు ఆదేశించింది. శుక్రవారం ఫార్ములా ఈరేస్ కేసు హైకోర్టులో విచారణకు రాగా.. ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. అలాగే ఏసీబీ మరో పిటిషన్ కూడా దాఖలు చేసింది. కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ఆదేశాలను ఎత్తివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌కు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 31 వరకు వాయిదా వేసింది. ఇప్పటి వరకు 30 వరకు ఉన్న నాట్ టు అరెస్ట్‌ను.. మరొక్క రోజుకు హైకోర్టు ధర్మాసనం పొడిగించింది. ఈనెల 31న నాట్ టు అరెస్ట్ పిటిషన్‌పైన అలాగే ఫార్ములా ఈ రేసింగ్‌కు సంబంధించి నమోదైన కౌంటర్‌పై కూడా హైకోర్టు పూర్తి స్థాయిలో విచారణ జరపనుంది. ఇప్పటి వరకు ఫార్ములా ఈరేస్ వ్యవహారానికి సంబంధించి సుదీర్ఘంగా వాదనలు వినిపించిన తర్వాత కేటీఆర్‌కు హైకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. అయితే దాన్ని కూడా ఎత్తివేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఏసీబీ పిటిషన్‌లో పేర్కొంది. ఈ సమయంలో కేటీఆర్‌కు బెయిల్ మంజూరు చేసినా, రిలీఫ్ ఇచ్చినా, నాట్ టు అరెస్ట్ ఇచ్చినా విచారణకు ఇబ్బందికర వాతావరణం ఉంటుందని ఏసీబీ వెల్లడించింది. నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ మరో పిటిషన్‌ను వేసింది. ఆ పిటిషన్‌కు సంబంధించి ప్రతివాదిగా కేటీఆర్‌ను చేర్చారు. దీంతో కేటీఆర్ కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ 31న ఫార్ములా ఈ కార్ రేస్‌పై ప్రభుత్వం వేసిన పిటిషన్‌పైన వాదనలు కొనసాగుతాయి. అలాగే నాట్ టు అరెస్ట్‌పై కేటీఆర్ కౌంటర్ దాఖలు చేసిన తర్వాత వాదనలు జరుగనున్నాయి. ఈ రెండు అంశాలపై డిసెంబర్ 31న ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుంది అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

## న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం

- సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- హెచ్చరించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్



తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్27: కొద్దిరోజుల్లో కొత్త సంవత్సరంలో అడుగుపెట్టబోతున్నాము. అయితే కొత్త సంవత్సర వేడుకలపై సైబర్ కేటుగాళ్లు ఫోకస్ పెట్టారు. న్యూయర్ విషెస్ అంటూ అమాయకులను దోచుకునే ప్లాన్‌లో ఉన్నారు. దీనిపై ముందుగానే అలర్ట్ అయిన సైబర్ క్రైం అధికారులు ప్రజలకు తగు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రజలకు సీనియర్ ఐపీఎస్, టీజీ ఆర్టీసీ ఎండీ వీ.సీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా హెచ్చరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ఎ÷-లాన్ వేశారని, అలర్ట్‌గా ఉండాలని తెలిపారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారి చేతికి చిక్కి ఖాతాలు ఖాళీ చేసుకోవడమే కాదు, ఫోన్లలో ఉన్న వ్యక్తి గత సమాచారం అంతా పోగొట్టుకోవాల్సి వస్తుందన్నారు. న్యూ ఇయర్ విషెస్ చిత్రాలు, సందేశాలను మీ పేరుతో సహా తయారు చేసుకొని ఇతరులకు పంపవచ్చని, ఇందుకోసం ఈ కింది లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని స్మార్ట్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారు. పొరపాటున వాటిపై క్లిక్ చేశారంటే తిప్పలు తప్పవన్నారు. ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్(ఏపీకే) ౯÷ల్స్ రూపంలో పంపే ఈ గూఢచర్య అప్లికేషన్ ఒకసారి ఫోన్లోకి జొరబడిందంటే అందులోని సమస్త సమాచారం నేరగాళ్ల అధీనం లోకి వెళ్లిపోతుందన్నారు. బ్యాంకు ఖాతాల వివరాలు, ఫొటోలు, వీడియోలు, కాంటాక్ట్ నంబర్లు, ఇతర ౯÷ల్స్ అన్నీ తీసేసుకుంటారు. కాబట్టి నూతన సంవత్సర సందేశాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇప్పటికే పెద్ద ఎత్తున సందేశాలు పంపుతున్న సైబర్ కేటుగాళ్లు రాబోయే రెండు, మూడు రోజుల్లో తమ దాడుల్ని తీవ్రతరం చేసే అవకాశం ఉంది.. జాగ్రత్త!! అంటూ సజ్జనార్ ట్వీట్ చేశారు.

## టిఆర్ఎస్ మాజీ సర్పంచ్ కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయన్న



**తొలి అక్షరం/పెద్దవంగర డిసెంబర్ 27:** మండలం లోని ఎల్ బి తండా మాజీ సర్పంచ్ తారా – పుల్సింగ్ కుమారుడి వివాహపు విందు వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో మనకు దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ. మాజీ సర్పంచ్ సోమనరసింహారెడ్డి. సీనియర్ నాయకులు సుధీర్. పటేల్ నాయక్. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్. రామ్. కనుకుంట్ల వెంకన్న. బాలు నాయక్. అనపురం రవి. మండల, గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## మహబూబాబాద్ జిల్లా దివ్యాంగుల అధ్యక్షురాలుగా శివరాత్రి సుగుణ నియామకం





**తొలి అక్షరం/పెద్దవంగర డిసెంబర్ 27:** దివ్యాంగుల సేవా సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రావుల వెంకటరెడ్డి అధ్యక్షతన జిల్లా అధ్యక్షురాలుగా శివరాత్రి సుగుణను ఎంపిక చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ అలీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడిగా మందాడి శ్రీనివాసరెడ్డి జనగాం జిల్లా అధ్యక్షుడు పులి సోమరాములు గౌడ్. మహిళ దివ్యాంగురాలు అధ్యక్షురాలు శివరాత్రి సుగుణను నియామక పత్రం అందచేశారు ఈ కార్యక్రమంలోసుగుణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నియామకం లో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని వికలాంగుల బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే నియమించాలని వికలాంగుల బంద్ 10 లక్షల రూపాయలు ప్రభుత్వం అందించాలని కోరినారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎండి మహమ్మద్ అలీ. దివ్యాంగుల సేవా సంఘం అడ్వకేట్ సమ్మెట వేణుగోపాల్. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటేషన్ పై పంపడం విరమించుకోవాలి...

### - టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్....

**తొలి అక్షరం/నెల్లికుదురు, డిసెంబర్ 27:** ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై కేజీబీవిలకు పంపడం వెంటనే విరమించుకోవాలని టీపిటీఎఫ్ జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, గత 18 సంవత్సరాలు గా ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు అత్యంత ఒత్తిడితో, అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారని వారి ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, గురుకుల ఉపాధ్యాయులతో సమాన వేతనం అందించాలనే డిమాండ్లతో 20 రోజులుగా నిరవధిక నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా వారి స్థానలలో ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తూ ఉపాధ్యాయులను డిప్యూటేషన్ ద్వారా నియమించడం సరికాదన్నారు. ఎస్ఎస్ఏ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడం తప్ప, ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో ఫలితం ఉండద న్నారు. అతి తక్కువ వేతనాలతో ఎన్నో ఏండ్లుగా ప్రభుత్వం వారి సేవలు వినియోగించుకోవడం జరిగింద న్నారు. నేడు వారి సమస్యలు తీర్చడంలో ఆలస్యం తగదన్నారు. వెంటనే ఎస్ ఎస్ ఏ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం వారి సమ్మెను విరమింప చేసే ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు.



## వివిధ జిల్లాల దివ్యాంగుల అధ్యక్షులు ఎన్నిక

- ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రావుల వెంకటరెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 27:** దివ్యాంగుల సేవా సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రావుల వెంకటరెడ్డి అధ్యక్షతన ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సలహాదారు అడ్వకేట్ నమ్మేట వేణు, బండి స్వరూప వల్ల పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎం.డీ మహబూబ్ అలీ హాజరై వారి ఆధ్వర్యంలో జిల్లాల వారీగా అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా మందాడి శ్రీనివాస్ రెడ్డి, జనగామ జిల్లా అధ్యక్షుడుగా సోమరాజులు గౌడ్, మహబూబాబాద్ జిల్లా మహిళ దివ్యాంగుల అధ్యక్షురాలుగా శివరాత్రి సుగుణమ్మ (పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షురాలు) మరియు దివ్యాంగుల సమావేశం ఏర్పాటు చేయగా పలు జిల్లాల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రస్తుతం ఇందిరమ్మ ఇండ్లలో వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్, వికలాంగులకు బ్యాక్లాగ్, నకిలీ వికలాంగులను తీసేసి నిజమైన లబ్ధిదారులకు 6000 పింఛన్ ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల వివిధ జిల్లాల అధ్యక్షులు మండల అధ్యక్షులు మరియు దివ్యాంగులు పాల్గొన్నారు.

## మన్మోహన్ సేవలు చిరస్మరణీయం..

- అయన మరణ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు..
- డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్....



**తొలి అక్షరం/నెల్లికుదురు, డిసెంబర్ 27:** ఆర్థిక సంస్కరణల వేత్తగా మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు తెరస్మరణీయమని డిసిసి ఉపాధ్యక్షులు గుగ్లోల్ బాలాజీ నాయక్ కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోజరిగిన మాజీ ప్రధాని ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ మరణం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర విచారం వ్యక్తం చేసి, చిత్ర పటానికి ఘన నివాళు అర్పించారు. అనంతరం డిసిసి ఉపాధ్యక్షులు గుగులోత్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మన్మోహన్ సింగ్ చేసిన సేవలు ఎనలేనివని దేశంలో గొప్ప ఆర్థిక సంస్కరణలు తీసుకోచ్చారని 2004 –2014 మధ్య వరుసగా రెండు పర్యాయాలు అత్యున్నత పదవిని నిర్వహించిన మన్మోహన్ సింగ్, దేశ వృద్ధి పథాన్ని మార్చిన భారతదేశ ఆర్థిక సరళీకరణకు రూపశిల్పిగా పరిగణించబడ్డాడనిమన్మోహన్ సింగ్‌ను 1991లో ప్రధానమంత్రి పివి నర్సింహారావు నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం ఆర్థిక మంత్రిగా నియమించింది. ఆటు తరువాత, ప్రధానమంత్రిగా, మన్మోహన్ సింగ్ తన ఆర్థిక సంస్కరణ చర్యలను కొనసాగించాడు, లక్షలాది మంది భారతీయులను పేదరికం నుండి బయటకు తీసుకొచ్చాడు. భారతదేశం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఎదగడానికి దోహదప డిందన్నారు. ఈ కార్యక్ర మంలో యూత్ మండల అధ్యక్షులు మద్ది రాజేష్, దాసరి ప్రకాష్, డైరెక్టర్ గుగులోత్ భాస్కర్ నాయక్, పులి నరసయ్య, వెన్నం క్రాంతి రెడ్డి, మాదరి ప్రశాంత్, కొంపల్లి శ్రీశైలం, హెచ్చు మల్లేశం, పెరుమాండ్ల సమరం, గడ్డమీది వేణు, బిచ్చు, పులి శ్రీను, హనుమంతు, పులి మురళి, బానోత్ రమేష్, బీమన్న, వెంకటేశ్వర్లు, మంగు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప ఆర్థికవేత్త భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి నివాళి

- టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి

**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 27:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మన్మోహన్ సింగ్ అకాల మరణం సందర్భంగా ఏర్పాటుచేసిన మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన, టి పి సి సి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్ 1991లో తొలిసారిగా రాజ్యసభ సభ్యుడిగా పార్లమెంట్లో అడుగు పెట్టి పీవీ నరసింహారావు తో ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేసి1990వ దశకంలో ఆయన తీసుకొచ్చిన సంస్కరణలు చిరస్మరణీయం అన్నారు. 2004 నుండి 2014 వరకు పది సంవత్సరాల కాలం పాటు భారతదేశానికి ప్రధానిగా పనిచేసిన మన్మోహన్ సింగ్ మరణం ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయి కృష్ణ, కొల్లి వెంకట సుబ్బారెడ్డి, గుంటుపల్లి ప్రభాకర్ రావు, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మరే బోయిన రమేష్, ఎండి ఖలీల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సింగం ప్రశాంత్, బత్తుల సుబ్బారెడ్డి, మొవ్వ వెంకటేశ్వర్లు, ఎండి, అన్వర్, కక్కర్ల ఐలయ్య, గడ్డం ఆనందం, కక్కెర్ల నాగయ్య, వనం ఏకాంతం, ఎండి ఆఫీస్, బానోతు శ్రీకాంత్, ఎండి పాషా, రామారపు రాము, ముద్రబోయిన శ్రీకాంత్, సంఘని వెంకన్న, రాజశేఖర్, వడ్డేసంతోష్, గట్ల వరుణ్, తదితరులు మన్మోహన్ సింగ్ కి నివాళులు అర్పించారు.







## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

- చిత్రపటానికి పూలమాల వేసి నివార్ల అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తొలి అక్షరం/పెద్దవంగర డిసెంబర్ 27:** మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లొ ఈరోజు మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు సురేష్ మాట్లాడుతూ. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటనీ, దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి మన్మోహన్ గారని, ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనత వారికే దక్కుతుందని, ఎటువంటివివాదాలు లేకుండా 10 సంవత్సరాలు ప్రధానిగా పనిచేసి వివాహ రహితుడగా పేరు పొందారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాట కూడా శ్రీమతి సోనియా గాంధీ పోరాడని మన్మోహన్ సింగ్ సారథ్యంలోనే సాధ్యం కావడం జరిగిందనీ, కేంద్ర మంత్రిగా వారు చేసిన సేవలు దేశం ఎన్నటికీ మార్చిపోదని, సోనియా గాంధీ గారికి ప్రధానిగా అవకాశం వచ్చినప్పటికి మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా తీసుకు వచ్చిన ఆర్థిక సంస్కరణల దృష్ట్యా ప్రధాని పదవిని వారికి ఇవ్వడం జరిగిందని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నట్లు ఈ సంధర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మార్కెట్ డైరెక్టర్ ముత్యాల పూర్ణచందర్, మండల ఉపాధ్యక్షులు రంగు మురళి గౌడ్. మండల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు అనపురం శ్రీనువాస్ గౌడ్. మండల బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ జాను, పన్నీరు వేణు, గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దల ఉప్పలయ్య. అంజయ్య, బానోత్ వెంకన్న, అంజయ్య. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంస్కరణల ఆద్యుడు "మన్మోహన్ సింగ్"

- ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు..
- జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి..



**తొలి అక్షరం/నెల్లికుదురు, డిసెంబర్ 27:** ఆర్థిక సంస్కరణల అద్యుడుగా మన్మోహన్ సింగ్ సేవలు అందించారని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఏదళ్ల యాదవ రెడ్డి అన్నారు. శుక్రవారం నెల్లికుదురు గెస్ట్ హౌస్ లో మాజీ భారత ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళ్లు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల యాదవ రెడ్డి మాట్లాడుతూ, మౌనముని తన పని తను చేసుకోపోవడమే కానీ రాజకీయాలు తెలియని రాజ్యాన్నితజ్ఞుడు, ఆర్బిఐ గవర్నర్ గా బ్యాంకులో సరళీ కరణ సంస్కరణలు తీసుకొచ్చిన మహానుభావుడు మన తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు పేరు తెచ్చుకున్న ఆర్థిక నిపుణుడు అందుకే మంత్రి చేసి ఆర్థిక మంత్రిత్వ శాఖ ఇచ్చి ఈ భారత దేశ ఆర్థిక సర్లీకరణ చేసిన ఈ దేశ ఆర్థిక ఎకనామిక్ పెరగడానికి ప్రధాన కారకుడుగా చరిత్రలో మన్మోహన్ సింగ్ నిలిచిపోయాడన్నారు. ఈ దేశ అత్యుత్తమ పదవి అయిన ప్రధానమంత్రి పదవి చేసి కూడా రాజకీయాలు చేయని రాజ్యానియతజ్ఞుడు విలువలతో వ్యక్తిత్వంతో కూడిన ఒక మంచి మనిషిని మరణించడం బాధాకరం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. **దేశం గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయింది: మాజీ జడ్పీటిసి హెచ్. వెంకటేశ్వర్లు...** దేశం ఓ గొప్ప ఆర్థికవేత్తను కోల్పోయిందని మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర్లు విచారణ వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం యావత్ భారతదేశానికే దుఃఖమని, దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు ఆయన తీసుకున్న నిర్ణయాలు ప్రపంచ స్థాయిలో గుర్తింపుని తెచ్చాయన్నారు. ప్రపంచ స్థాయిలో మేధావిలో ఒకరైన మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షులు అధ్యక్షులు రత్తపురపు యాకయ్య ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు ఆకుల నాగన్న, ఆకుల కొమురెల్లి ఆకుల నరసయ్య బిసి రాజ్యాధికార సమితి మండల అధ్యక్షులు వరిపెల్లి ఉప్పలయ్య. నాయకుల సట్ల యాకయ్య, కిషన్ నాయక్, పయ్యావుల బిక్షం, బొంబాయి యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గణపురంలో మాజీ ప్రధాని మాన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు

**తొలి అక్షరం/గణపురం డిసెంబర్ 27:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు గణపురం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా నివాళులర్పించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి మౌనం పాటించారు. అనంతరం మన్మోహన్ సింగ్ జ్ఞాపకాలను, అతడు ప్రవేశపెట్టిన పథకాలను, దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటే మియా, మండల అధికార ప్రతినిధి మామిళ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల వెంకటేష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓధాకర్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, దూడపాక దుర్గయ్య, దూడపాక అఖిల్, సమీర్, కొయ్యల శంకర్ , దూడపాక శంకర్, ముప్పిడి శంకర్, బుక్క శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 27:** కర్నూలు జిల్లా నెక్కొండ మండల కేంద్రం లో తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా నెక్కొండ మండల కేంద్రంలో రెండు రోజుల టోకెన్ సమ్మె సందర్భంగా హాజరైన రాష్ట్ర జేఏసీ కో కన్వీనర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య, భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పరమవదించిన సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో వారికి పూలమాలవేసి నివాళులర్పిచ్చి సంతాపం ప్రకటించడం జరిగింది.మన్మోహన్ సింగ్ ఆర్థికవేత్తగా అనేక సంస్కరణ చేయుటలో గొప్ప మేధావి ఆయన చనిపోవడం రోజు చాలా బాధాకరమని తెలిపారు. మొదటి రోజు టోకెన్ సమ్మె సందర్భంగా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు దాదాపు 6 నుండి 10 నెలల వరకు పెండింగ్ వేతనాలు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వానికి అనేకమార్లు విన్నవించిన వేతనాలు చెల్లింపులు జరపలేదని, కుటుంబ పోషణ భారం అవుతుందని తెలిపారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాల వలన రాష్ట్రంలో 100కు పైబడి కార్మికులు ట్రాక్టర్ నడుపుతూ కరెంటు సరఫరా లో పనులు చేస్తూ చనిపోయారని, వారి కుటుంబాలు వీధిన పడ్డాయని ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా నోచుకోని పరిస్థితి ఉందని, పంచాయతీ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు పంచాయతీరాజ్ శాఖ మాత్యులు దనసరి అనసూయ సీతక్క కి పలుమార్లు విన్నవించినప్పటికీ పెడచెవిన పెట్టారు. తప్ప ఇప్పటికీ వేతనాలు చెల్లింపులు లేవని మాది ప్రజా పాలన ప్రభుత్వమని ప్రజలకు అనేక విధాలుగా సేవ చేస్తున్న కరోనా, డెంగ్యూ,మలేరియా పారిశుద్ధ్యం ,కరెంట్ సరఫరా అనేక విభాగాల్లో అత్యవసర పనులు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు ఎక్కువ శాతం దళిత గిరిజనులైనప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి న్యాయం చేయడం లేదని, వేతనాలు లేక కుటుంబాలు వీధిన పడ్డాయని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, వేతనాలకు ప్రభుత్వమే గ్రాంట్ ద్వారా నిధులు వెచ్చించాలని జీవో నెంబర్ 51 సవరించాలని,మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, పర్మినెంట్ చేయాలని,పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షలు అమలు చేయాలని కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని,కోరుతూ విధులను బహిష్కరిస్తూ టోకెన్ సమ్మె నిర్వహించడం జరిగినది.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జేఏసీతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని లేనియెడల నూతన సంవత్సరం 2025లో మొదటి వారంలోనే నిరవధిక సమ్మెకు వెళ్తామని తక్షణమే సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య నరేష్, మండల ప్రధాన కార్యదర్శి చిలకలపల్లి వీరస్వామి, ఈదునూరి సాయిలు ,శివరాజు, మహమ్మద్ పాషా, ఒంగాల శ్రీను,బానోతు దేవేందర్, బానోతు కోట, తేజావత్ మోహన్, యాకయ్య,యాక చారి, జంపాల కిరణ్, మీరు మదర్, కృష్ణ,జన్మ సూరమ్మ,హైమా సబిత వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీనీ నూటికీ 100% మున్సిపాలిటీగా చేసి తీరుతాం

**● టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి**



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 27:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చెప్పే అవగాహన లేని మాటలు నమ్మే పరిస్థితి నెక్కొండలో లేదు,నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి.నెక్కొండ మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరి ప్రసాద్, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీని వంద శాతం మున్సిపాలిటీగా చేసి తీరుతామన్నారు. గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డికి మునిసిపాలిటీగా ఏర్పాటు చేయడానికి గల ప్రొసీజర్ ఏంటో కూడా తెలియకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ఈ పథకం కేవలం గ్రామీణ ప్రాంతాల వరకు మాత్రమే పరిమితం అనే విషయము తెలిసి కూడా ప్రజలను తప్పుదోవ పట్టించే మాటలు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల ముందు దొంగ జీవోలు తెచ్చి ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకుందామని చూసిన మీకు ప్రజలు తగిన బుద్ధి చెప్పినప్పటికీ మీ ప్రవర్తనలో మార్పు రాలేదన్నారు. దళిత బంధు పేరుతో కుట్టు మిషన్ల పేరుతో ఓటుకు 1500 రూపాయలు ఇచ్చి ఓటర్లను ప్రలోభ పెట్టాలని,చూసిన మీకు మీ పరిపాలనపై ప్రజలకి ఎటువంటి విశ్వాసం లేకనే ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కి పట్టం కట్టడం జరిగిందనే విషయం మర్చిపోవద్దన్నారు. సమీక్షల పేరుతో అధికారులతో ఫోటోలకు మాత్రమే పరిమితమైన మీ పరిపాలనకు అభివృద్ధే లక్ష్యంగా పని చేసే మా పరిపాలనకు చాలా తేడా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కేవలం సంవత్సర కాలంలోనే ఏల్గురు రంగంపేట నుండి చంద్రుగొండ క్రాస్ రోడ్ వరకు డబుల్ రోడ్డు పనులను 10 కోట్ల రూపాయలతో ప్రారంభమైన రోడ్డు పనులు కనిపించడం లేదా అన్నారు.నెక్కొండ నుండి సాయిరెడ్డి పల్లి వరకు 7 మీటర్ల రోడ్డు నాలుగున్నర కోట్ల రూపాయలతో టెండర్ కూడా పూర్తయిన విషయం తెలుసుకోవాలన్నారు. చిన్నకోర్పోల్ నుండి పెద్దకోర్పోల్ మధ్యలో గల వట్టేవాగు పై బ్రిడ్జి నిర్మాణానికి కూడా టెండర్లు పూర్తయిన విషయం కూడా తెలుసుకోవాలన్నారు. నెక్కొండ నుండి చింత నెక్కొండ క్రాస్ రోడ్ వరకు నాలుగు లైన్ల రోడ్డు అదే విధంగా నెక్కొండ నుండి అమీన్పేట వరకు నాలుగు లైన్ల రోడ్లతో డివైడర్ సెంట్రల్ లైటింగ్ తో పనులకు సంబంధించి ప్రపోజల్ కూడా పంపడం జరిగింది. త్వరలో పనులు కూడా ప్రారంభమవుతాయని అన్నారు. నెక్కొండ నుండి ఇంటికన్నే వరకు కూడా డబుల్ రోడ్డు పనులు కు సంబంధించి త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తిచేసి పనులను ప్రారంభిస్తామన్నారు. నెక్కొండ మండలానికి దాదాపు కోట్ల రూపాయల నిధులతో అంతర్గత రోడ్డు పనులను నిర్వహించామని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ పై నమ్మకంతో ఇచ్చిన ఐదు సంవత్సరాల కాలంలో గొప్పగా చెప్పుకునే విధంగా అభివృద్ధి చేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు,కొల్లి వెంకట సుబ్బారెడ్డి,ఎండి అన్వర్, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మరబోయిన రమేష్,ఈదునూరి సాయికృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, గడ్డం ఆనందం, కక్కర్ల ఐలయ్య, ఈదునూరి ప్రభాకర్, కక్కెర్ల నాగయ్య,బత్తుల సుబ్బారెడ్డి,మువ్వ వెంకటేశ్వర్లు,వనం ఏకాంతం, గట్ల వరుణ్, సంగని వెంకన్న,వడ్డే సంతోష్,రామారపు రాము,ముద్రబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట లో మోకాలు కీలు మార్పిడి చికిత్స "సక్సెస్"

**● డాక్టర్లను అభినందించిన జిల్లా అథ్లెటిక్స్అసోషియేషన్ అధ్యక్షులు బొడ్డుపల్లి ఉపేంద్రం..**

**తొలి అక్షరం/నెల్లికుదురు,(మహబూబాబాద్)డిసెంబర్ 27:** మానుకోట జిల్లా కేంద్రంలో ప్రప్రథమంగా మోకాలి కీలు మార్పిడి చికిత్స సక్సెస్ అయ్యారని జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం డాక్టర్ల సేవలను అభి నందించారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ,మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఆర్థోపెడిక్ విభాగంలో చికిత్సలు అందిస్తున్న డాక్టర్ కల్వకూరి చంద్రశేఖర్ కి చెందిన నూతన శ్రీ సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎల్ఐసి బిల్డింగ్ పక్కన గల హాస్పిటల్ నందు డాక్టర్ కల్వకూరి చంద్రశేఖర్, డాక్టర్ పూర్ణ చందర్ తేజస్వి పర్యవేక్షణలో ప్రప్రథమంగా మహబూబాబాద్ ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాలబిందెల మల్లయ్య సతీమణి కి మోకాలు కీలు మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా చేయడం జరిగింది.ఈసందర్భంగా మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుతూ మహబూబాబాద్ జిల్లాలో నిరుపేద మధ్య తరగతి ప్రజలకు హైదరాబాద్, ఖమ్మం, వరంగల్ నగరాలకు ధీటుగా మహబూబాబాద్‌లో కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి తీసుకురావడం అభినందనీ యమని భవిష్యత్తులో అన్ని సేవలు హాస్పిటల్ లో ప్రజలకు అందేలా హాస్పిటల్ యాజమాన్యం తగిన చర్యలు తీసుకోని సామాన్య ప్రజలకు అందుబాటులో వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.




# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

**● షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 27 :** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నేడు షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, పట్టణ ముఖ్య కూడలి లో మన్మోహన్ సింగ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. 90వ దశకంలో ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశాన్ని ప్రగతి పథంలో నిలిపిన మహోన్నత నాయకుడు మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, నేతలు చెంది తిరుపతి రెడ్డి, కృష్ణ రెడ్డి, రఘునాయక్, ఇబ్రహీం, శ్రీనివాస్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి యాధిగిరి యాదవ్, జ్యమద్ ఖాన్, శ్రీశైలం గౌడ్, బాలరాజ్ గౌడ్,ఖదీర్ గోరీ, అందే మోహన్ స్వామి, ముబారక్ అలీ ఖాన్, కొప్పునూరి ప్రవీణ్, కె కె కృష్ణ, అక్రమ్,శ్రీహరి, ఖదీర్, సందీప్ గౌడ్, మాధువులు యాదవ్, రాజేష్ గౌడ్ స్వామి, మన్నే రవి స్వామి, రాఘవేందర్ గౌడ్, శేఖర్ ఆగిర్ శేఖర్ గుప్తా, కరుణాకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## పేదల పెన్నిధి సీఎంఆర్ఎఫ్ నిధి

**● కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకటరెడ్డి**



**తొలి అక్షరం/మరిపెడ, డిసెంబర్ 27:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచందర్ నాయక్ ఆదేశాలనుసారంగా కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు యాదవ్ ఆధ్వర్యంలో ఈరోజు బురహాన్ పురం గ్రామంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట వెంకటరెడ్డి చేతుల మీదుగా సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారు గడ్డం అమృతయ్యకు 45000 రూపాయల చెక్కు పంపిణీ చేయటం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని రాష్ట్రంలోనే పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పేదల కోసం పథకాలు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. అందులో భాగంగా రైతులకు రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా,పంటల భీమా పథకాలకు రైతన్నలు అందుకుంటున్నారు. అలాగే గృహజ్యోతి ఫ్రి బస్సు ప్రజలకు వరంగల్ మారిందని రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కోట మధుసూదన్ రెడ్డి, షేక్ ఆమెన్, గుగ్గిళ్ళ పుల్లయ్య, సోషల్ మీడియా జాగటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చుంచు రాములమ్మ దినకర్మకు 50 కేజీల బియ్యం అందించిన కాంగ్రెస్ నాయకుడు సపవత్, రాందాస్



**తొలి అక్షరం/బయ్యారం, డిసెంబర్ 27:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలోని చుంచు సూరయ్య తల్లి గారైన చుంచు రాములమ్మ మరణించారు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సపవత్, రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో దిశదినకర్మకు 50 కేజీల బియ్యం అందజేశారు ఈ కార్యక్రమంలో సింగారం గ్రామ కాంగ్రెస్ నాయకులు చాట్ల వెంకన్న, చుంచు వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి రవి, మాజీ ఎంపిటిసి గంగవత్ గోపాల్ నాయక్,గ్రామ శాఖ అధ్యక్షుడు గంగవత్ రవి నాయక్, చుంచు సైదులు, సంపత్, రాంబాబు, బాలరాజు, కాశి, మాజీ వార్డ్ నెంబర్ కుర్సం రవి, బాలకృష్ణ, శ్రీకాంత్,గుగులోత్ అమర్ సింగ్, రాంకీ, మహేష్,చుంచు రామ్మూర్తి, గణేష్, జస్వంత్, మరియు తదితరులు పాల్గొన్నారు,

## పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**● సిపిఎం మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు.. ● ఎంపిడిఓ కార్యాలయం ముందు కార్మికుల వంట వార్పు.. సహపంక్తి భోజనాలు..**




**తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 26:** తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి ఇస్సంపల్లి సైదులు డిమాండ్ చేశారు.శుక్ర వారం గ్రామపంచాయతీ కార్మికుల ఒక రోజు టోకెన్ సమ్మెలో భాగంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిరసనగా వంట వార్పు,కార్మికులు సహపంక్తి బోజనాలు చేశారు.ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సి,ఐ,టీ,యు, (జెలిఏ,సి,)ఆధ్వర్యంలోనిర్వహించిన సమ్మెలో కార్మికులకు సంఘబావం ప్రకటించిన అనంతరం సైదులు పాల్గొని మాట్లాడుతూ,గ్రామాల్లో ఆరోగ్యం శుభ్రత,విషయాల్లో జి పి కార్మికుల సేవలు మరువలేనివన్నారు.ఇలాంటి శ్రామికుల వేతనాలు పెండింగ్ లో ఉండటంచాల బాధాకర మన్నారు. కనీసవేతనం26 వేలు చెల్లించాలని ప్రమాద భీమా పది లక్షలు ఇవ్వాలి డిమాండ్ చేశారు. ఈ నీరసన కార్యక్రమం చేయడం జరిగింది. జి పి కార్మికుల జే ఏ సి జిల్లా ఉపాధ్యక్షులు బోల్లం ఎల్లయ్య, బి .వెంకన్న, చాందు పాషా, విజయ రాధ,హెచ్చు వెంకన్న, హెచ్చు విజయ, మురళి,ఉప్పలయ్య చంద్రయ్య వెంకన్న, మల్లయ్య, బిక్షపతి తదితరులు పాల్గునారు.




# ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యంతో నర్సంపేట ఆర్టీసీ అరణ్యానికి ప్రమాదం

- **వృధాగా (ఆర్టీసీ డ్రైవర్)**
- **చీకటి వెంకటేశ్వర్లు శ్రమ**
- **పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదాన్ని పాటించని ఆర్టిసి అధికారులు**





**తొలి అక్షరం/నర్సంపేట, డిసెంబర్ 27:** నర్సంపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఆర్టీసీ అరణ్యమును నిర్మించి అందరి మనసులో మంచి స్థానాన్ని సంపాదించుకున్న చీకటి వెంకటేశ్వర్లు.తాను చేస్తున్న సంస్థ అభివృద్ధి చెందితే తాను అభివృద్ధి, చెందినట్లే అని భావించి ఆర్టీసీ సంస్థను తన కుటుంబంగా భావించి తాను చేసినటువంటి పలు ఆర్టీసీ డిపోల్లో తన సొంత ఖర్చులతో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణాలు పచ్చని చెట్లతో ఆర్టీసీ అరణ్య వనాలను ఏర్పాటుచేసి సంస్థ యొక్క పలు అభివృద్ధి పనులను చేపట్టడం జరిగింది.అంతేకాకుండా ఆర్టీసీ బస్టాండ్ లో గల ఎన్నో పనులను చక్క బెట్టినటువంటి వ్యక్తిగా అందరికీ సుపరిచితం.అయితే వృత్తిరీత్యా ఎన్నో ఇబ్బందులు తలెత్తి నప్పటికీ ధైర్యాన్ని వీడకుండా తాను చేస్తున్న పనిని తనకోసం కాకుండా ఇతరుల కోసం అని భావించి తాను పనిచేసిన ఆర్టీసీ బస్టాండ్ల లో చక్కటి వాతావరణాన్ని ప్రతియొక్క ప్రయాణికుడికి అందించాలని సదుద్దేశం తో భూపాలపల్లి ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో దాదాపుగా 200 చెట్లను నాటి సుమారుగా 40 వేల రూపాయలు స్వంతంగా భరించి భూపాలపల్లి బస్టాండ్ లో మొక్కల యొక్క బాగోగులను చూసుకున్నాడు.నేడు అవి పెరిగి పెద్దయి ఎంతో మందికి నీడనివ్వడం తోపాటు ఫలాలను కూడా అందిస్తున్నాయి.అదే స్ఫూర్తితో 2017 సంవత్సరంలో నర్సంపేటకు ఆర్టీసీ బస్టాండ్ డ్రైవర్ గా ట్రాన్స్ఫర్ అయి అప్పటి డిపో మేనేజర్ అనుమతితో దాదా పు రెండు వేల చెట్లను 40 సంవత్సరములుగా ఖాళీగా ఉన్న రెండు ఎకరాల బస్టాండ్ కు చెందిన స్థలంలోటేకు, ఎర్రచందనం, పనస,పూల, పండ్ల, షోచెట్లు,కొబ్బరి,వంటి నీడనిచ్చే పలు చెట్లను పెంచి పోషిస్తూ వచ్చినాడు అయితే వాటికి సంబంధించినటువంటి బాగోగుల విషయంలో కూలీలను వారికి అయ్యేటు వంటి రోజు వారి ఖర్చులను, పెస్టిసైడ్స్, ఎరువులు, పైపులు,పనిముట్లు,ఇలా అన్నింటి కీ ఖర్చులు తనకు వచ్చే అరకోరా జీతంలో నుంచి సొంతంగా సుమారు 7లక్షల వరకు ఖర్చు చేసి ఆర్టీసీ అరణ్యం అనే పేరును నర్సంపేట డిపో కి తీసుకురావడం జరిగింది,అయితే గత నాలుగు సంవత్సరాల నుండి,ఆ యొక్క మొక్కలను సంబంధిత అధికారు, కొందరు కావాలని కక్షతో వనభోజనాల పేరిట దాదాపు 300 మొక్కలను తొలగించటం జరిగింది అలాగే అనుకోకుండా ఏర్పడిన అగ్ని ప్రమాదంలో ఒక వంద మొక్కలు కాలిపోవడం తో తాను ప్రాణంగా చూసుకున్నటువంటి మొక్కల యొక్క పరిస్థితిని ఉన్నత అధికారులకు తెలియజేస్తూ దానిపైన కనీస నీటి సౌకర్యాన్ని ఏర్పరిచి మొక్కల యొక్క పెరుగుదలకు ఒక కేర్ టేకర్ ను నియమించాలని ఉన్నత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా కూడా ప్రతిసారి అధికారులునిర్లక్ష్యం చేస్తూ, రావడంతో నర్సంపేట ఆర్టీసీ వనం కాస్త అధికారుల యొక్క నిర్లక్ష్యానికి అహంకారానికి కాలిపోయి ఎడారిగా మారిపోతుందని బాధను వ్యక్తం చేస్తున్నాడు అయితే చీకటి వెంకటేశ్వర్లు(ఆర్టీసీ బస్సు డ్రైవర్) 30-6-2022,రిటైర్మెంట్ అవ్వడంతో వాటి యొక్క బాగోగుల విషయంపై పలువురు ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు వినతులు చేసిన అస్సలు పట్టించుకున్న వారే లేరు అయితే ఈ ఆర్టీసీ అరణ్యం పరిరక్షణ విషయం పై పలువురు ఉన్నత అధికారులకు పలు మార్లు విన్న వించినప్పటికి దాని పరిరక్షణకై చర్యలు తీసుకోకపోగా అవహేళన చేస్తూ..బూతు మాటలు తిడుతూ..తల్లి లాంటి సంస్థ పైన అమర్యాదకంగా మాట్లాడుతూ.. కొందరు అధికారుల అహంకార ధోరణి వైఖరితో ఎంతో మనో వేదనకు గురవుతున్నానని, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్న నినాదాలు తుంగలో తొక్కి వెక్కిరి నవ్వులతో అవహేళన చేస్తున్నారని తెలియజేశాడు. ఎన్ని అవహేళన జరిగినప్పటికీ తన మనసు అంతగా బాధపడలేదు కానీ ప్రాణంగా చూసుకున్న నర్సంపేట ఆర్టీసీ వనం కనుమరుగై పోతుందేమోనన్న బాధ అధికంగా ఉందని తెలియజేశాడు కాబట్టి ఇప్పటికైనా నర్సంపేటఆర్టీసీ వనానికి కొద్దిపాటి నీళ్ల సదుపాయాన్ని అందించి కాపాడాలని. అవసరమైతే ఒక కేరుటేకర్నీ నియమించాలని ఈ సందర్భంగా తాను ఆవేదన వ్యక్తం చేస్తాడు.

## కేంద్ర మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్...



**తొలి అక్షరం/రామగిరి, డిసెంబర్ 27:** స్థానిక రామగిరి మండలం సెంటనరీ కాలనీలో కొద్ది రోజుల క్రితం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ నిరసనగా కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగిచాలని డిమాండ్ చేస్తూ ఈరోజు అర్జీ 3 ఏరియాలోని రామగిరి సెంటినరీ కాలని లో అంగడి బజార్ చౌరస్తా లో గల అంబేద్కర్ విగ్రహానికి సీఐటీయు నాయకులు పూలమాల వేసి కేంద్ర మంత్రి అమిత్ షా కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నల్ల జెండాలతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఎం ప్రభాకర్, సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం బ్రాంచి కార్యదర్శి చిప్పకుర్తి అరవింద్, ఎండీ హైమధ్ పాషా,తిరుపతమ్మ, బానయ్య,కుమారస్వామి, రాణి తది తరులు పాల్గొన్నారు.

## సిపిఐతో దినేష్‌కు సంబంధం లేదు..!



**తొలి అక్షరం/గోదావరిఖని: డిసెంబర్ 27 :** పార్టీ, ప్రజాసంఘాల పేరుతో మద్దెల దినేష్ ఇచ్చే పత్రికా ప్రకటనలకు పార్టీకి ఎలాంటి సంబందం లేదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గొసిక మోహన్, సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతమ్ గోవర్ధన్, నగర కార్యదర్శి కే. కనక రాజ్, సహాయ కార్యదర్శి తాళ్ళ పెల్లి మల్లయ్య తో పాటు నగర కార్యవర్గ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీలో ఉన్న వివిధ హెూదాలను తగ్గించినప్పటికిని కొందరి నాయకుల ప్రోత్సాహంతో పార్టీలో విచ్ఛిన్నానికి తయారవుతున్నారని వారు తెలిపారు. మద్దెల దినేష్ కి సిపిఐ పార్టీ, ప్రజా సంఘాలకు ఎటువంటి సంబంధం లేదని తెలిపారు. రామగుండం నగర సమితిలో పార్టీ పేరిట ఎటువంటి కార్యక్రమాలు చేసిన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## మన్మోహన్ సింగ్ మరణం పట్ల డోర్నకల్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు



**తొలి అక్షరం/మరిపెడ, డిసెంబర్ 27:** మహబూబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ దేశం ఆర్థికంగా క్లిష్ట సమయంలో వున్నప్పుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంలో ఆర్థికరంగ నిపుణుడుగా తన విద్వత్తును ప్రదర్శించారని కొనియాడారు.పీవీ మనసు గెలిచిన మన్మోహన్ సింగ్ ఆనేక ఉన్నత శిఖరాలకు చేరుకున్న భరతమాత ముద్దుబిడ్డగా కొనియాడారు. భారత ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగడం చారిత్రక సందర్భం అని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఏర్పాటు ఉద్యమంలో రాష్ట్ర సాధనకోసం ఎత్తుగడలో భాగంగా నాటి టీఆర్ఎస్ తో కాంగ్రెస్ పార్టీ కుదుర్చుకున్న పొత్తు నేపథ్యంలో ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన అనుబంధాన్ని స్మరించుకున్నారు.మిత భాషిగా, అత్యంత సౌమ్యుడుగా, జ్ఞానాన్ని సొంతం చేసుకున్న స్థిత ప్రజ్ఞత కలిగిన నేతగా, భారత ప్రధానిగా మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు గొప్పవి అన్నారు.తెలంగాణ ఉద్యమాన్ని, ప్రజల మనోభావాలను అర్థం చేసుకుని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారని గుర్తుచేసుకున్నారు.ప్రధానిగా తెలంగాణ ఏర్పాటు సందర్భంగా వారందించిన మద్దతును, చేసిన కృషిని తెలంగాణ సమాజం సదా గుర్తుంచుకుంటుందని రామచంద్రు నాయక్ అన్నారు.మన్మోహన్ సింగ్ మరణం భారత దేశానికి తీరని లోటని అన్నారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఘనంగా ఫార్చున్ కార్నర్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభం

- **పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్27:** మంచి రుచికరమైన నాణ్యమైన భోజనం ప్రజలకు అందించాలని ఫార్చున్ కార్నర్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోస్తవానికి ముఖ్య అతిధిగా వచ్చిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం జడ్చర్ల రోడ్ లో సాయిబాబా గుడి దగ్గర పద్మావతి కన్వెన్షన్ పక్కన మొహమ్మద్ హైదర్ గోరి కు చెందిన ఫార్చున్ కార్నర్ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార పదార్థాలు శ్రేష్ఠమైన, నాణ్యమైన వస్తువులనే వాడాలని యాజమాన్యానికి తెలిపారు. ఆహార పదార్థాల విషయం లో ఎంతో శ్రద్దగా ఉండాలని ప్రజలకు ఆరోగ్య ప్రదమైన భోజన పదార్థాలను అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెస్టారెంట్ లో టిఫిన్ చేశారు. ఎంతో బాగుందని కొనియాడారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళి..



**తొలి అక్షరం/మంచిర్యాల జిల్లా:** మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల బెల్లంపల్లి, చెన్నూర్ ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, డా.జి . వివేక్ వెంకటస్వామి విచారం వ్యక్తం చేశారు.శుక్రవారం ఢిల్లీలో మన్మోహన్ సింగ్ పార్ధీవ దేహానికి నివాళులార్పించారు. అయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. 2004 నుంచి 2014 వ్రాకు భారత ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను కొనియాడారు.

## అమ్మాపురం క్వారిలో పడి యువకుడి మృతి వెంటనే స్పందించి ఘటన స్థలానికి చేరుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 27:** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన కడెం రాజలు కుమారుడు కడెం హరీష్ ప్రమాదవశాత్తు అమ్మాపురం లోని క్వారీలో పడి చనిపోగా ఘటన జరిగిన చోటికి వెళ్లి వారి బౌతిక దేనికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ ఈ సందర్భంగా వారు క్వారీ యాజమాన్యం తో ఫోన్లో మాట్లాడి వారి కుటుంబాన్ని ఆదుకోవలసిందిగా కోరారు, ఈ ఘటన పై స్పందించి ప్రభుత్వం వారి కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా కోరారు ఈకార్యక్రమంలో మండల మాజీ జెడ్పిటిసి మంగలపెల్లి శ్రీనివాస్ , మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు ,మాజీ ఎంపిపి టీసీ అంజయ్య, గ్రామ మాజీ సర్పంచ్ కడెం యాకయ్య, తొర్రూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, గ్రామస్తులు బేడ బుడగ జంగం కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

## షాద్ నగర్ చౌరస్తా, ఎలికట్ట చౌరస్తాలో వాహనాలను తనిఖీలు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

- **వాహనాలు తనిఖీ చేస్తున్న శంషాబాద్ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం**
- **ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణంతోపాటు షాద్ నగర్ ఎస్సై రవీందర్ నాయక్**



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్27:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు ఈ రోజు షాద్ నగర్ చౌరస్తాలో మరియు ఎలికట్ట చౌరస్తాలో ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో శంషాబాద్ ఏసీపి నాగభూషణం పాల్గొనగా షాద్ నగర్ ట్రాఫిక్ ఎస్సై రవీందర్ నాయక్ మరియు ట్రాఫిక్ సిబ్బంది ఆధ్వర్యంలో ముమ్మురు తనిఖీలు నిర్వహించగా మైనర్ కేసెస్ -05, విశౌట్ లైసెన్స్ -10, డ్రంక్ అండ్ డ్రైవ్ -10, ఆపోజిట్ డ్రైవింగ్ కేసెస్ -43, సిగ్నల్ జంపింగ్-10, త్రిబుల్ రైడింగ్-5, సెల్ఫోన్ డ్రైవిగ్ -03, అనాధరైజడ్ పార్కింగ్ -40 కేసులు బుక్ చేసినట్టు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. పట్టుబడిన వారందరూ పై కేసులు బుక్ చేసి ఒకవేళ తమ పరిధిలో గల సెక్షన్ల వలన వీలైతే ఫైన్లు విధించి లేనియెడల కోర్టుకు తరలించనునట్టు షాద్ నగర్ పట్టణ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా షాద్నగర్ ట్రాఫిక్ పోలీసులు మైనర్ పిల్లలు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, తల్లిదండ్రులు కూడా డ్రైవింగ్ లైసెన్స్ లేని పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని, వాహనాలు నడిపే వాళ్ళు ఇష్టారాజ్యంగా వాహనాలు నడపకూడదని, మందు తాగి వాహనాలు నడపవద్దని, ఓవర్ స్పీడ్ లో వాహనాలు నడిపి ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దని, ఇలా చేసిన ఎడల షాద్నగర్ ట్రాఫిక్ పోలీసులు కఠినమైన చర్యలు తీసుకుంటారని షాద్నగర్ పట్టణ ప్రజలకు సూచించారు. ఈ రకమైన చట్టపరమైన చర్యలు ఉల్లంఘించిన యెడల ట్రాఫిక్ పోలీసులు తీసుకొనబోవు చర్యలకు, చట్టాలకు ప్రజలే తమ బాధ్యత వహించాలని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్‌గా పెద్దపల్లి జిల్లా వాసి శ్రీపతి సాయి తేజ

**తొలి అక్షరం/పెద్దపల్లి, డిసెంబర్ 27 :** సిద్దిపేట లో జరిగిన అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) 43 రాష్ట్ర మహాసభల్లో పెద్దపల్లి జిల్లా రంగాపూర్ కు చెందిన శ్రీపతి సాయి తేజ ను రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ ఎన్నుకున్నారు. ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి 2025 సంవత్సరానికి గాను ఇట్టి మహాసభలో నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు. గాయత్రి డిగ్రీ , పీజీ కాలేజీకి చెందిన విద్యార్థి నాయకుడు శ్రీపతి సాయి తేజ కి రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గా నియమితులు కావడం పట్ల పెద్దపల్లి జిల్లా ఏబీవీపీ శ్రేణులు తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు. మీరు గతంలో పెద్దపల్లి నగర ఉపాధ్యక్షుడిగా, జోన ఇంచార్జిగా, మండల కన్వీనర్ గా, పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గా, రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహించాడు సాయి తేజ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల పై , విద్యారంగ సమస్యల సోషల్ మీడియా వేదికపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తా అని వారన్నారు బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఏబీవీపీ రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఏబీవీపీ బలోపేతానికి శాయ శక్తుల తగిన కృషి చేస్తానని తెలిపారు.

# నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి చిన్న కొర్పోల్ గ్రామ సమస్యలపై వినతి

- అందజేసిన చిన్న కొర్పోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 27:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని చిన్న కొర్పోల్ గ్రామం లో రోడ్ల సమస్యలు కానీ, సెల్ టవర్ సిగ్నల్ గానీ రోడ్డు అస్తవ్యస్త పరిస్థితిల అంశాలపై చర్చించి నర్సంపేట అభివృద్ధి ప్రదాత శాసనసభ సభ్యులు దొంతి మాధవ రెడ్డి స్వగృహంలో కలిసి చిన్న కోర్పోల్ సమస్యలపై మనవి పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ విషయంపై స్పందించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ , కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కేవలం సంవత్సర కాలంలోనే ఏల్గురు రంగంపేట నుండి చంద్రుగొండ క్రాస్ రోడ్ వరకు డబుల్ రోడ్డు పనులను 10 కోట్ల రూపాయలతో ప్రారంభమైన రోడ్డు పనులు సకాలంలోనే జరుగుతున్నాయని అన్నారు.నెక్కొండ నుండి సాయిరెడ్డి పల్లి వరకు 7 మీటర్ల రోడ్డు నాలుగున్నర కోట్ల రూపాయలతో టెండర్ కూడా పూర్తయిన విషయం గురించి తెలియజేయడం జరిగింది. చిన్నకోర్పోల్ నుండి పెద్దకోర్పోల్ మధ్యలో గల వట్టేవాగు పై బ్రిడ్జి నిర్మాణానికి కూడా టెండర్లు పూర్తయిన విషయం కూడా వివరించారు. నెక్కొండ నుండి చింత నెక్కొండ క్రాస్ రోడ్ వరకు నాలుగు లైన్ల రోడ్డు అదే విధంగా నెక్కొండ నుండి అమీన్ పేట వరకు నాలుగు లైన్ల రోడ్లతో డివైడర్ సెంట్రల్ లైటింగ్ తో పనులకు సంబంధించి ప్రపోజల్ కూడా పంపడం జరిగిందని, త్వరలో పనులు కూడా ప్రారంభమవుతాయని చిన్న కొర్పోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సభ్యులతో అన్నారు. నెక్కొండ నుండి ఇంటికన్నే వరకు కూడా డబుల్ రోడ్డు పనులు కు సంబంధించి త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తిచేసి పనులను ప్రారంభిస్తామన్నారు. నెక్కొండ మండలానికి దాదాపు కోట్ల రూపాయల నిధులతో అంతర్గత రోడ్డు పనులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . ప్రజలు కాంగ్రెస్ పార్టీ పై నమ్మకంతో ఇచ్చిన ఐదు సంవత్సరాల కాలంలో గొప్పగా చెప్పుకునే విధంగా అభివృద్ధి చేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నకొర్పోల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిల్ విండో మాజీ డైరెక్టర్ గంగపురి చంద్రమౌళి గౌడ్, చింతల వేణుగోపాల్ గౌడ్, జంపాల వెంకన్న, కొయ్యడ ఐలయ్య, ఆత్మకూరి శ్రీనివాస్ ఎల్.ఐ.సి, పడాల రాజ్ కుమార్, ఆత్మకూరి ఎర్ర సారయ్య, బత్తిని ఎల్లయ్య, ఆత్మకూరు సతీష్, గంగపూరి రాము,తొగరు రాజు, అన్నబోయిన రాజు,మాజీ ఉపసర్పంచ్ ఆత్మకూరి శ్రీనివాస్, పులి శ్రీనివాస్, పులి రాజు,పులి రంజిత్, కాసాని వీరస్వామి, కాసాని అశోక్,లింగాల మల్లేష్, బోడ్డు చంద్ర



మెగిలి, గజ్జల (పెద్ద) సంపత్,చింతల నవీన్, కొయ్యడ రాజు, బోడ్డుపల్లి యాకయ్య,లింగాల వెంకన్న, కొండపల్లి వెంకట్ రెడ్డి, కొండపల్లి జనార్దన్ రెడ్డి, తొగురు వెంకటేష్ సన్నాఫ్ ఆగమల్లు, కేతిరివీరన్న తదితర గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష్మి, అలువేలుమంగ సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్27:** స్థానిక ద్వారక పేట శ్రీ వేణుగోపాల స్వామి ఆలయములో శుక్రవారం ఉదయం లోక కళ్యాణం సర్వమానవ కోటి క్షేమం కోసమై శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి వారి మంగళశాషనాలతో పుణ్య దంపతులు గొట్టేపర్తి త్రివేణి రాజేందర్ ల 25వ రజతోస్త్వవ సిల్వర్ జూబ్లీ వివాహ వేడుకల శుభ సందర్భంగా వారి ఆధ్వర్యంలో మానవ సేవయే సర్వ ప్రాని సేవగా ప్రకృతి మానవాలి కుటుంబ శ్రేయస్సు కొరకై స్వీయ ఆరాధన సర్వధారణ అనే సుసంకల్పముతో మన నర్సంపేట పట్టణము ద్వారకాపేట లో శ్రీ లక్ష్మి అలువేలుమంగ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.ఆలయ ఉ.వేదాంత



పండితులు శ్రీ ఆరుట్ల వెంకటాచార్యులు, స్థానాచార్యులు శ్రీధరాచార్యులు కళ్యాణ మహోత్సవం దంపతుల భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆనంతరం వేద ఆశీర్వాదములు దుషాలువతో సత్కరించారు.తీర్థ ప్రసాధ వితరణ ఆనంతరం ఆలయ కమిటీ సభ్యులు దృశ్య మాలిక సన్మానములు చేశారు. తోలుత మున్ముందు వికాస తరంగిని వారి ఆధ్వర్యంలో శ్రీలక్ష్మి అష్టోత్తర శ్రీ విష్ణు సహస్రనామ పారాయణము చేశారు.అధ్యక్షులు ఎంవీ కృష్ణా రావు,రంగనాధ స్వామి,శ్రీధర్,మహిళలు కార్యవర్గము రేణుక,లక్ష్మీ, కల్పన తదితర మహిళ సభ్యులు అందరూ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారి మహా అన్న ప్రసాధ వితరణతో కార్యక్రమం సుసంపన్నం ఐనది. ఈ కార్యక్రమంలో చివరగ వచ్చిన భక్తులకు మరియు ఆత్మీయులకు బహుమానం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపి కార్యక్రమం ముగించారు.

# వరంగల్ క్లబ్‌లో కొత్త బ్యాడ్మింటన్ కోర్ట్ ప్రారంభించిన క్లబ్ సెక్రటరీ






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్27:** వరంగల్ క్లబ్ లో కొత్త బ్యాడ్మింటన్ కోర్ట్ ప్రారంభోత్సవనీ శుక్రవారం క్లబ్ సెక్రటరీ ప్రారంభోత్సవం చేశారు.నిర్మాణం అతి తక్కువ సమయం లో చేయడం అహర్నిశలు కష్టపడ్డ కార్యనిర్వాహక సభ్అర్ల పనితీరుని హర్షిస్తూ,అజ్మీరా రాజేష్ చిత్తశుద్ధి, బాధ్యతను ప్రశంసలందించారు.ఈ సందర్భములో కార్యవర్గ సభ్యులు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ...ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసిన క్లబ్ సభ్యుల ఐకమత్యాన్ని ప్రశంశిస్తూ అటువంటి ఐక్యత మద్దతు జనవరి 4,5వ తేదీల్లో జరిగే పోటీలో కూడా చూపి వరంగల్ గొప్పతనాన్ని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం సంయుక్త కార్యదర్శి కన్నా రెడ్డి మాట్లాడుతూ...కార్యక్రమాన్ని తక్కువ సమయంలో పూర్తి చేసిన, చేయించిన వారికి అభినందనలు తెలియపరిచారు.తదుపరి సెక్రటరీ, కార్యవర్గ సభ్యులను,బాడ్మింటన్ ఆడే క్లబ్ సభ్యులు డాక్టర్ రమేష్ ఆధ్వర్యములో అభినందన సత్కారం చేశారు.రాజేష్ అజ్మీరా మాట్లాడుతూ...ప్రతి ఒక్కరిని ప్రశంసిస్తూ ఎల్బీజీ జాతీయ అధ్యక్షులు పివి రావుకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.తరువాత సభ్యులు ఆడి కోర్ట్ నిర్మాణం చాలా బాగుందని తెలిపారు. ఈ కార్యక్రమములో సెక్రటరీ రవీందర్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి కన్నా రెడ్డి,కోశాధికారి దుర్గాప్రసాద్, కార్యవర్గ సభ్యులు జితేందర్ రెడ్డి,మోహన్ రెడ్డి, విశ్వప్రకాష్,శ్రీనివాస్ రెడ్డి,జి.రవీందర్,గోపాల్ రావు, మనోహర్,రిషిన్ రెడ్డి,యస్.రవీందర్,క్లబ్ సీనియర్ సభ్యులు నిమ్మా మోహన్,బాబు రెడ్డి,ఏసిపి. మధుసూదన్,నాగ కిషన్,డాక్టర్ రమేష్,డాక్టర్ రవీంద్ర బాబు, డాక్టర్ వెంకట్,పుల్లూరు వెంకట్,పాకనాటి దిలీప్, పెరుమాండ్ల రాజేష్,కాసం రామకృష్ణ, డా.ప్రవీణ్, ఆయుర్వేదిక్ అనువంశిక డాక్టర్ పి. సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లను ఉక్కుపాదంతో అణిచి వేయాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్27:** ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ, చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే వ్యక్తులకతో పాటు రౌడీషీటర్లను ఉక్కుపాదంతో అణిచివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శుక్రవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు,అదనపు డిసిపి, ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్ కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులకు పొలీస్ కమిషనర్ పలుసూచనలు చేస్తూ పెండిరగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకొవాల్సి వుంటుందని, మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, నిజాయితీగా పనిచేయాలని, సివిల్ పంచాయితీలకు దూరంగా వుండాలని, తప్పుడు కేసు నమోదు చేయవద్దని, పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపు తప్పుతుందని. ప్రధానంగా ముందస్తు సమాచారంతో పాటు, రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమచారం సేకరించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు రాజ మహేంద్రనాయక్, రవీందర్, ఏఎస్‌పి మనాన్ భట్, అదనపు డిసిపి రవితో పాటు ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.




# తెలంగాణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ నలిన్ చౌధరికి ఘన సన్మానం








**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్27:** డాక్టర్ నలిన్ చౌధరి 1961 నవంబర్ 27న జార?ండ్‌లో జన్మించారు. ఆయన సతీమణి డాక్టర్ పూనమ్ కుమారి ఝా,నర్సంపేట్ ప్రభుత్వ వైద్య కళాశాలలో సామాజిక వైద్య విభాగాధిపతిగా ఉన్నారు.డాక్టర్ నలిన్ చౌధరి తన విద్యాభ్యాసాన్ని మహాత్మా గాంధీ వైద్య విజ్ఞాన సంస్థ, సేవాగ్రామ్, నాగపూర్ విశ్వవిద్యాలయం నుండి పూర్తి చేశారు.ఆయన 2001లో హన్మకొండలో తెలంగాణ న్యూరో సెంటర్‌ను స్థాపించి, 8 జిల్లాలకు వైద్య సేవలను అందిస్తూ, 2 కోట్ల ప్రజల ఆరోగ్య సంరక్షణకు అమూల్యమైన సేవలందించారు.2003లో "టీఎస్సీ మెడికల్ ఫౌండేషన్" అనే ఎన్జివో ని స్థాపించి సిరిబ్రల్ పాల్సీ,ఆటిజం,ఎపిలెప్సీ, లెర్నింగ్ డిసేబిలిటీతో బాధపడే పిల్లలందరికీ హెూలిస్టిక్ కేర్ అందించారు.ఇంతటితో ఆగకుండా,న్యాయశాస్త్రంలో పలు డిగ్రీలు పొందిన డాక్టర్ చౌధరి, తన శాస్త్రీయ వ్యాసాలతో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యం పొందారు.ఆయన రచించిన "బయోటె క్నాలజీ అండ్ పేటెంట్ లా ఇన్ ఇండియా" పాఠ్య పుస్తకం విశేషంగా గుర్తింపు పొందింది.డాక్టర్ నలిన్ చౌధరి ప్రతిభకు గాను వివిధ సంస్థల నుండి అనేక అవార్డులు, ఫెలోషి ప్‌లు లభించాయి. వీరి సేవలు, విజయాలు అనేకమందికి ప్రేర ణగా నిలుస్తాయి.తెలంగాణ వైద్యుల సంఘం తరపున డాక్టర్ నలిన్ చౌధరికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము.

# సెయింట్ ఆగ్నేస్ హైస్కూల్‌లో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు గణనివాళి

**తొలి అక్షరం/డోర్నకల్, డిసెంబర్ 27:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండల కేంద్రంలో ఈరోజు జరిగిన సెయింట్ ఆగ్నేస్ హై స్కూల్ లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు పాఠశాల కరస్పాండెంట్ పసాలా, అంథోని, మాట్లాడుతూ దేశాన్ని ఆర్థికంగా కొత్త పుంతలు తొక్కించిన మన నేత భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని వారి మరణ వార్త అత్యంత బాధాకరమైన విషయమని వారి ఆత్మ శాంతి చే చేకూరాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలోని పాఠశాల కరస్పాండ్ పాఠశాల ప్రిన్సిపాల్ హెలెన్ రాణి , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఘనంగా నివాళులర్పించారు

